
## కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దు



కొత్తపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి

కోటగిరి, నవంబర్ 20 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇతర జిల్లాల నుంచి బాన్సువాడకు టూరిస్ట్‌గా(వలస) వచ్చిన కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మాటలు నమ్మిమోసపోవద్దని, ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజల కండ్ల ఎదుట ఉండే పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కోటగిరి మండలం కొత్తపల్లిలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బాన్సువాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ జోరు తగ్గి బేజారు అవుతోంది. ఉమ్మడి కోటగిరి మండలం జల్లాపల్లిఫారంలో సుమారు 200 మందికిపైగా కాంగ్రెస్, బీజేపీ నుంచి పోచారం సురేందర్‌రెడ్డి, పోచారం భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారు స్పష్టం చేశారు.



బీఆర్ఎస్‌లో చేరినవారిని గులాబీ కండువా వేసి ఆహ్వానిస్తున్న పోచారం సురేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి



నెమ్లిలో మాట్లాడుతున్న సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి



దుర్కిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



దుర్కిలో స్పీకర్‌కు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

# నియోజకవర్గాన్ని రూ.వేల కోట్లతో అభివృద్ధి చేశాను..

- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి
- దుర్కి, నెమ్లి, బస్వాయిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

నస్రుల్లాబాద్, నవంబర్ 20: ఐదేండ్లల్లో నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నెమ్లి, దుర్కి, బస్వాయిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామాల్లోని మహిళలు బతుకమ్మలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రచార సభలో పోచారం మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చి పది సంవత్సరాలైందని, ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. నియోజక వర్గంలోని గ్రామాల్లో పోచారం శ్రీనివాసరెడ్డి ఇంటి మనిషిగా భావించి మద్దతు ఇస్తున్నారన్నారు. సమాజంలో రైతులు, పేదలు అనే రెండు వర్గాలు ఉన్నాయి. వీరికి కుల, మతం రాజకీయాలతో సంబంధం లేదన్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో ప్రజలు అడిగిన పనులకు కోట్ల రూపాయల నిధులు ఇచ్చానన్నారు. రూ400లకే గ్యాస్ సిలెండర్ అందజేస్తామన్నారు. అసైన్డ్ భూములపై నియంత్రణ ఎత్తివేసి అమ్మకాలు, కొనడానికి వీలు కల్పిస్తామన్నారు. నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో మీరందరూ కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, ఎంపీపీ విఠల్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యురాలు జన్నూబాయి, సర్పంచులు గంగామణి, దుర్గం శ్యామల, ఎంపీటీసీ సభ్యులు నారాయణ, నాయిని రాధ, విండో చైర్మన్లు సుధీర్, దివిటి శ్రీనివాస్, గంగారాం నాయకులు ప్రతాప్ సింగ్, కిశోర్ యాదవ్, మోహన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

**పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలి**

బాన్సువాడ రూరల్/బాన్సువాడ టౌన్/కోటగిరి/బాన్సువాడ, నవంబర్ 20 : బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా బాన్సువాడ, బాన్సువాడ రూరల్, నస్రుల్లాబాద్, కోటగిరి, రుద్రూర్, వర్ని, చందూర్ మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహించారు. బాన్సువాడలోని 12వ వార్డులో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి సతీమణి సోనీరెడ్డి, స్పీకర్ పోచారం కూతురు అరుణారెడ్డి స్థానిక మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. బాన్సువాడ మండలంలోని సోమ్లా నాయక్ తండా, కోనాపూర్, పులిగుండు తండాలో ఎంపీపీ దొడ్ల నీరజావెంకట్రాంరెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుడ్మిలో స్పీకర్ అల్లుడు పెద్ద వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు హన్మాండ్లు, సీనియర్ నాయకుడు తిర్మల్‌గౌడ్‌తోపాటు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కోటగిరిలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గంగాప్రసాద్‌గౌడ్ ప్రచారం నిర్వహించారు. బాన్సువాడ, బీర్కూర్ మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పడిగెల నారాయణ, రఘు, శవికాంత్, శ్రీధర్, ఆనంద్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



బాన్సువాడలో ప్రచారంలో పాల్గొన్న పోచారం కూతురు అరుణ, కోడలు సోనీరెడ్డి

## ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలివచ్చిన ముస్లింలు

బాన్సువాడ, నవంబర్ 20 : బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ గ్రామ శివారులో సోమవారం నిర్వహించిన ముస్లిం, మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గం నలుమూలాల నుంచి ముస్లిం మహిళలు, పురుషులు వేలాదిగా తరలివచ్చారు. ముఖ్య అతిథిగా వచ్చిన హోం మంత్రి మహమూద్ అలీని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. స్పీకర్ పోచారం హోం మంత్రిని ఆలింగనం చేసుకొని ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీబీ భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్ రెడ్డి హోం మంత్రిని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీలకు డీసీసీబీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.



సమ్మేళనానికి తరలివచ్చిన ముస్లిం మహిళలు

## వ్యాధులపై సిబ్బందికి అవగాహన

బాన్సువాడ టౌన్, నవంబర్ 20 : జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో అసంక్రమణ వ్యాధులపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్‌లోని పీహెచ్‌సీల పరిధిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు, పారామెడికల్, శానిటేషన్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ.. అసంక్రమణ వ్యాధులను గుర్తించడం, ల్యాబ్ పరీక్షలు, ఆన్‌లైన్‌లో పొందుపర్చడం లాంటి వివరాలను సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో డివిజనల్ పరిధిలోని వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

బాన్సువాడ రూరల్, నవంబర్ 20 : 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో భుజంగ్ రావు విద్యార్థులకు సూచించారు. సోమవారం దేశాయిపేట్‌లోని ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 30 జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో అర్హులైన వారందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసం, దేశభక్తి గేయాల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి ధర్మనాయక్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా కో–ఆర్డినేటర్ శైలీబెల్లాల్, కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, అధికారులు మల్లికార్జున్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఆర్డీవో భుజంగ్‌రావు

## రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్‌లో రెండు కాంస్య పథకాలు

బాన్సువాడ టౌన్, నవంబర్ 20 : హైదరాబాద్‌లోని చిక్కడ్‌పల్లిలో పోస్టల్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్ షిప్–2023 పోటీల్లో బాన్సువాడ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థిని రెండు కాంస్య పథకాలను సాధించింది. 76 కిలోల విభాగంలో జూనియర్, సీనియర్ కేటగిరిలో కావేరి కాంస్య పథకాలను సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినీని కళాశాల ప్రిన్సిపాల్ హన్సిలీ, పరిపాలన విభాగం అధికారి హీరమన్, బోధన సిబ్బంది భూలక్ష్మి, స్వర్ణలత, మౌనిక, అనసూయ, విజయలక్ష్మి, కళాశాల బోధనేతర సిబ్బంది అభినందించారు.



కాంస్య పథకాలు సాధించిన కావేరి